# 19

# ప్రతి క్రైస్తవునికీ కావాల్సిన "ప్రోత్సాహకర మాట"

## (10:19-25)

"ఛాయ మరియు నిజం" అన్న పాఠములో హెబ్రీ పత్రికలోని వేదాంత భాగం ముగిసింది. గ్రంథంలోని మిగిలిన 3½ అధ్యాయములలో గ్రంథకర్త తను చెప్పదల్చుకున్న ఆచరణాత్మక అన్వయింపును ఇస్తున్నాడు. మనం బోధించేటప్పుడు, "ఈ సత్యాలు మనకు ఏ విధంగా ప్రభావితం చూపిస్తున్నాయి?" అన్న అసమాధాన ప్రశ్న మనకు ఎదురవుతుంటుంది. ఒకవేళ క్రైస్తవ్యం యూదా మతం కంటే గొప్పది అయితే, అది మన దైనందిన జీవితంలో ఎలాంటి మార్పును కోరుకుంటుంది? ఈ విషయాలను మన వాక్య భాగం తెలియజేస్తుంది.

ఆచరణ్మాక బోధన 10:19–25లో ప్రారంభమవుతుంది. ఇది ఇంతకు ముందు చెప్పినదాన్ని క్లుప్తీకరించి చెప్తుంది. అలాగే, రాబోవు విషయానికి సన్నద్ధం చేస్తుంది. ఈ పత్రికను "ప్రోత్సాహకర మాటలు" లేదా "వాక్యం" అని నేను పిలువడంలో గల అర్థాన్ని ఈ వచనాలు తెలియజేస్తున్నాయి. "ప్రోత్సాహపర్చడం" అంటే *బలపర్చడం, ఆదరించడం* అని మరియు *బుద్ధి చెప్పడం, బ్రతిమాలడం* అని కూడ అర్థముందన్న విషయాన్ని గుర్తుంచుకోండి.[1]

### మనలను ఆదరించి, బలపరచే వాక్యం (10:19–22)

యేసు మనయందు కనికరపడే ప్రధానయాజకుడు అని హెబ్రీయులకు 4:14–16లో మనం నేర్చుకున్నాము. కాబట్టి, "మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము కొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనమునొద్దకు చేరుదము" (16 వ.). 4వ అధ్యాయంలోని విషయాన్ని మన ప్రస్తుత వాక్యభాగం ఇంకనూ విస్తరించి చెప్తుంది. ఈ విషయం పేర్కొనబడేంతవరకు పరలోకపు గుడారము మరియు యేసుని రక్తము అను రెండు విషయములను ఈ పత్రిక చర్చించలేదు. కానీ ఈ రెండు అంశాలు 10:19–22లోని ఆదరణ వాక్యంలో ఇమిడ్చబడ్డాయి.

యేసుని అర్పణను బట్టి మనం దేవుని సన్నిధిలో ప్రవేశించగలము (10:19). లేవీ ప్రధానయాజకుడు (అహరోను సంతతివాడైన లేవీయుడు) అతి పరిశుద్ధ స్థలంలోనికి వణుకుతూ, భయంతో ప్రవేశిస్తాడు. కానీ మనం దేవుని సన్నిధిలో ధైర్యముతో ప్రవేశించగలము ఎందుకంటే ...

- యేసు ఆ మార్గమును మన కొరకు తెరిచాడు (20 వ.). ఇది జీవ మార్గము, పాత నిబంధనలోని మరణకర అర్పణలకు ఇది భిన్నమైనది.
- యేసు కనికరం చూపే గొప్ప యాజకుడు (21 వ.). ఆయన "లోకంలోని ఇంటి మీద" (సంఘం) మరియు పరలోకంలోని ఇంటి మీదను – దేవుని ఇంటి పై

ఆయన అధిపతిగానున్నాడు (చూడు ఎఫెసీయులకు 3:15).

- యేసుని రక్తము మన పాపములనుండి విముక్తుల్ని చేస్తుంది. మన మనస్సాక్షికి కల్మషం లేకుండగానున్నాయి (22 వ.; చూడు 9:14).

**మనకు బుద్ధి చెప్పి ప్రోత్సహించే మాటలు (10:22–25)**

22వ వచనంతో ప్రారంభమవుతున్న ఈ వాక్య భాగం మనం ఏం చేయాలి, ఎలా ఉండాలి అన్న విషయాన్ని మనకు తెలియజేస్తుంది. అంతేగాకుండా, "*ఈ విషయాలు* [19–21 వచనాలు] సత్యము కాబట్టి, దీన్ని మనం చేద్దాము [22–25 వచనాలు] అని మనం చెప్పబడ్డాము. గ్రంథకర్త "మనము" అన్న మాటతో ప్రారంభిస్తున్నాడు. 22 నుండి 25 వచనాలలో, "మనము" అన్న మాట మూడుసార్లు కనబడుతుంది.

**"మనము చేరుదుము": మనము ఆరాధించుదము (10:22)**

క్రైస్తవ్యంతో పోల్చితే యూదా మతం కొంచెం భరోసానే ఇచ్చింది. యేసు ద్వారా మనకు నిశ్చయత వచ్చింది. బాప్తిస్మం ద్వారా వీటి నుండి మన శరీరాలు లేపబడినప్పుడు మన హృదయాలు పాపం నుండి శుద్ధంచేయబడ్డాయి. ఇక దేవుని ఆరాధించుటకు మనం సన్నద్ధంగానున్నాము!

**"నిశ్చలముగా పట్టుకొందుము": మనము నమ్మకస్థులమైయుందాము (10:23)**

విశ్వాస విషయంలో ఊగిసలాడుతున్న క్రైస్తవులకు ఈ పత్రిక వ్రాయబడింది. ఊగిసలాడడం మానుకుని దేవుడు చేసిన వాటి పైన కేంద్రీకరించాలని వారు కోరబడ్డారు. దేవుని వాగ్దానాలు నిశ్చయం కాబట్టి వారు దేవుని మీద ఆధారపడవచ్చు.

**"ఒకనినొకడు ... ఆలోచింతము": ఒకనినొకరు ప్రోత్సహించుట (10:24, 25)**

ఈ పత్రిక ఎవరినుద్దేశించి వ్రాయబడిందో వారు స్వనీతిపరులు, తోటి క్రైస్తవులను గురించి ఆలోచించనివారు. *ఇతరులను* ఎలా ప్రోత్సహించాలో వారు ఆలోచించాలి (24 వ.).

వారు సంఘానికి క్రమంగా నమ్మకముగా హాజరయ్యేలా చూడడం ప్రోత్సహించడంలో ఒక విధానం. మనం ఆత్మీయ ఏకాకులము కావాలని దేవుడు అనుకోవడం లేదు. మనం క్రీస్తు దేహములో పరస్పర అవయవములైయున్నాము (ఎఫెసీయులకు 4:25). మనం ఆరాధన నిమిత్తం కూడుకున్నప్పుడు మనం ఒకరినొకరిని ప్రోత్సహించుకోవాలి. మనమలా చేయనప్పుడు మనం వారిని నిరుత్సాహపరుస్తున్నాము.

మొదటి శతాబ్దపు క్రైస్తవులకు ప్రత్యేకంగా హెబ్రీయులకు 10:19–21లో ప్రోత్సాహకర మాటలు వ్రాయబడ్డాయి. అంతేకాదు నీకు, నాకు ఈ సందేశం అవసరం. క్రైస్తవులముగా మనం ప్రోత్సహించబడాలి ఎందుకంటే (1) "ఆయన రక్తమువలన పరిశుద్ధస్థలమునందు [పరలోకంనందు] ప్రవేశించుటకు మనకు ధైర్యము కలిగియున్నది" (19 వ.), (2) "ఆయన శరీరము అను తెరద్వారా యేర్పరచబడినదైన, నూతనమైన, జీవముగల మార్గము మనకున్నది" (20 వ.), మరియు (3) "దేవుని ఇంటిపైన మనకు గొప్ప యాజకుడున్నాడు" (21 వ.). కాబట్టి మనము ప్రోత్సహపడుచున్నాము (1) "ప్రోక్షింపబడిన హృదయములు

కలిగి … విశ్వాసవిషయములో సంపూర్ణ నిశ్చయత కలిగి, యథార్థమైన హృదయముతో దేవుని సన్నిధానమునకు చేరుదము” (22 వ.), (2) “మన నిరీక్షణ విషయమై మన మొప్పుకొనినది నిశ్చలముగా పట్టుకొందము” (23 వ.). (3) “ఒకనినొకడు హెచ్చరించుచు … ప్రేమ చూపుటకును, సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము” (24 వ.).

---

సూచన

[1]“ప్రోత్సాహ వాక్యం” అనే పరిచయ పాఠంలో “ప్రోత్సాహం” (హెబ్రీయులకు 13:22) అనే విషయమును చూడు.

---

## హెబ్రీయులకు 10:25ను గురించిన అధ్యయనము

“*మానక.*” “మానక” అనే గ్రీకు పదమునకు “విడిచి పెట్టడం, విస్మరించడం” అన్న అర్థం ఉంది. ఈ అర్థంతోనే 13:5 వాడబడింది. ఇక్కడా ఇదే అర్థం అని కొంతమంది నమ్ముచున్నారు (NIV; Barclay). అలా అయితే, ఈ వాక్యభాగం పూర్తి విశ్వాసహీనతను సూచిస్తుంది. Neil R. Lightfoot యిలా చెప్తున్నాడు, “ఒకవేళ గ్రంథకర్త విశ్వాసహీనత గురించి చెప్తుంటే, *ఇది కొందరి అలవాటు* అని అతడు ఎలా చెప్పగలుగుతున్నాడు?” అని అతడు ప్రశ్నిస్తున్నాడు.[1] 26వ వచనం విశ్వాస*హీనత* గురించి చెప్తుండగా, 25వ వచనం దాన్ని ఎలా అధిగమించాలో చెప్తుంది. “కొందరు మానుకొనుచున్నట్లుగా సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి ఎక్కువగా అలాగు చేయుదము” (2:1–4తో పోల్చు). “సమాజముగా కూడడంలో నిర్లక్ష్యం వహించకండి …” అని RSVలో ఉంది.

*“సమాజముగా కూడడము”* ఇది బహిరంగ సామూహిక ఆరాధనను సూచిస్తుంది. “కూడడము” అను పదం యొక్క క్రియారూపమునుండే, “సమాజమందిరము” అను పదం వచ్చింది - ఇది యూదుల పాఠకులకు తన యూదా నేపథ్యమును గుర్తుకు తెస్తుంది. మొదటి నుండి క్రైస్తవ్యంలో సామూహిక ఆరాధనలు ప్రముఖ పాత్ర వహించేవి (చూడు అపొస్తలుల కార్యములు 2:42; 20:7; 1 కొరింథీయులకు 16:1, 2; యాకోబు 2:2–4). ఒక వ్యక్తి క్రైస్తవుడయినప్పుడు అతడు సంఘములో సభ్యుడవుతాడు. సంఘంలో సంబంధం కలిగియున్నప్పుడు వారు కూడుకున్న తరువాత ధ్యానం, ఆరాధన, సహవాసం కొరకు కూడుకుంటారు. ఒకరినొకరు ప్రేమించే క్రైస్తవులు కూడుకోవాలి. సంఘంలోని ఒక అవయవం కూడుకొనుటకు నిర్లక్ష్యం చేస్తే అప్పుడు సమస్య మొదలవుతుంది.

*“కొందరికి అలవాటైనట్టుగా.”* “మీలో కొందరు” అనే దాన్ని అర్థంచేసుకోవాలి. ఈ క్రైస్తవులు కూడుకొనుటను నిర్లక్ష్యం చేయుటకు వారికి ఏది కారణమయింది? బహుశ ఈనాడు గైరుహాజరుకు గల కారణమే ఆనాడు ఉండియుండవచ్చు. అయితే నేపథ్యం కొన్ని ప్రత్యేక కారణాలను చూపిస్తుంది. ఉదాహరణకు, 10:32–34 హింస గురించి చెప్తుంది. అలాగే తిరిగి యూదా మతంలోకి రావాలన్న ఒత్తిడి యూదా క్రైస్తవులపై ఉంది. క్రైస్తవులతో కూడుకొనకూడదని (చూడు 10:25) - క్రైస్తవ నాయకుల మాటలు వినకూడదని (చూడు 13:7, 17), క్రైస్తవ సమాజానికి దూరంగా ఉండాలని వారు యూదుల చేత హెచ్చరించబడి

యుంటారు.

*“ఒకనినొకడు హెచ్చరించుకొనుట”* సంఘారాధనలకు హాజరు కావాలని ఇతరులను ప్రోత్సహించడం కాదు గాని, ఇతరులను హెచ్చరించు విధంగా ఆరాధనలకు హాజరు కావాలన్నదే అర్థం. ఆరాధనవలన వ్యక్తిగత ప్రయోజనములను గురించి ఇదివరకటి వచనాలు (10:19–22) తెలియజేస్తున్నాయి. కానీ, ఇతరులకు మేలు కలుగునట్లు మనం కూడుకొనియుండాలని ఈ వచనం చెప్తుంది. Don Klingenberg కున్న ఒక అలవాటు మనమూ ఆచరించతగ్గది. కూడుకునే ముందు ప్రతిసారీ, అతడు ప్రోత్సహపరచవలసిన వారి పేర్లను రాసుకుంటాడు. వారిని కలుసుకున్న తరువాత, “మీరు చాలా మంచివారు, ఈ వారమంతా మీరు దేవుని నిమిత్తం జీవించునట్లు నేను మిమ్ములను ప్రోత్సహిస్తున్నాను” అని చెప్తుండేవాడు.

*“ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరియెక్కువగా ఆలాగు చేయుచు.”* “ఆ దినము” ప్రభువు దినము (ఆదివారమును) సూచించడం లేదు. ఆ “దినము” యెరూషలేము నాశనమును గురించిన దినమును సూచిస్తుందని కొందరు నమ్ముతారు. అయితే, క్రొత్త నిబంధన ప్రకారం ఆ “దినము” క్రీస్తు రాకడ మరియు అంత్య తీర్పును సూచిస్తుందని సాధారణంగా నమ్ముతారు. మన దృష్టికోనంలో చూస్తే, సమీపిస్తున్న ఆ దినము “చివరి దినము.” సమయం గడిచేకొలది, ఆ దినము నిమిత్తం మనం సిద్ధపడే కొలది ఇతరులను ప్రోత్సహించే మన విధానం మరింత తీవ్రతరం కావాలి.

---

సూచన

[1]Neil R. Lightfoot, *Jesus Christ Today* (Grand Rapids, Mich.: Baker Book House, 1976), 191.